# MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో



“మనం **ఇన్సులిన్‌ని సురక్షితంగా నిలవ చేసేందుకు** కొన్ని సహాయకరమైన చిట్కాలను తెలుసుకుందాం.”

USV

ఇన్సులిన్‌ని వాడేముందు **ఎక్స్పైరేషన్ (ముగింపు) తేదీని పరీక్షించండి** మరియు ఎక్స్పైరేషన్ (ముగింపు) తేదీ తర్వాత ఏ ఇన్సులిన్‌నీ **వాడకండి.**



సీల్ చేసిన వయల్/పెన్/కార్ట్రిడ్జ్‌ని

**2° - 8° C మధ్య రిఫ్రిజిరేట్ చెయ్యాలి.**




**ఫ్రీజర్ –** 2° C కన్నా తక్కువలో నిలవ చెయ్యకండి

**మధ్య ర్యాక్ –** సరైన ఇన్సులిన్ నిలవ ప్రదేశం

**వెజిటబుల్ ట్రే –** 8° C కన్నా ఎక్కువలో నిలవ చెయ్యకండి

ఎండలో తిన్నగాను/ కార్ గ్లవ్ కంపార్ట్‌మెంట్‌లోను (విపరీతమైన వేడి) లేదా ఫ్రీజర్‌లోను (విపరీతమైన చల్లదనం)

**ఇన్సులిన్‌ని నిలవ చెయ్యకండి.**




**ఇన్సులిన్‌ని ఫ్రీజ్ చెయ్యకూడదు.**

పొరపాటున ఫ్రీజ్ చేసి ఉంటే,

ఆ ఇన్సులిన్‌ని పారవెయ్యండి.



మాన్యుఫాక్చరర్ అందజేసిన
నిర్దిష్టమైన నిలవ సిఫార్సులను
**సరిగ్గా అనుసరించాలి.**




**ఒకసారి వయల్‌ని/పెన్‌ని కనక ఓపెన్ చేస్తే, దానిని గది ఉష్ణోగ్రతవద్ద నిలవ చెయ్యండి (<30 C).**

దీని షెల్ఫ్‌లైఫ్ (నిలవ ఉండే జీవితం) గది ఉష్ణోగ్రత వద్ద సుమారు 4 వారాలు.





మీరు పారవెయ్యవలసిన తేదీని వయల్‌పైన/పెన్ పైన రాయవచ్చు.


ఒకవేళ రిఫ్రిజిరేటర్ కనక లభ్యం కాకపోయినా లేదా విద్యుచ్ఛక్తి సరఫరా అస్తవ్యస్తంగా ఉన్నా, **ఇన్సులిన్‌ని ఒక చల్లటి, గాలి వస్తున్న మరియు చీకటి ప్రదేశంలో ఉంచాలి**, ఎండ తిన్నగా సోకకుండా ఉండేట్లు.




ఇన్సులిన్ లీక్ కాకుండా ఉండేందుకు,
ప్రతి వాడుక తర్వాత, పెన్ నుండి
**నీడిల్ (సూది)ని తొలగించండి.**



ప్రయాణం చేస్తున్నప్పుడు, **ఇన్సులిన్ వయల్‌ని/పెన్‌ని, రిఫ్రిజిరేటెడ్ కూలంట్ జెల్ ప్యాక్ ఉన్న ఒక పౌచ్‌లో నిలవ చెయ్యండి** లేదా ఒక వేళ బయటి ఉష్ణోగ్రత 30° C కన్నా ఎక్కువ ఉంటుందని ఆశిస్తే, చల్లబరచిన థెర్మోఫ్లాస్కులలో నిలవచెయ్యండి.




విమానంలో ప్రయాణం చేస్తున్నప్పుడు, విపరీతమైన ఉష్ణోగ్రతలకు బహిరంగపరచకండి, **ఇన్సులిన్‌ని మీ చెక్డ్-ఇన్ బ్యాగేజ్‌లో పెట్టకండి.**



మీరు ఇన్సులిన్‌ని సిరంజ్‌లోకి డ్రా చేసే ముందు, **వయల్‌ని జాగ్రత్తగా దగ్గరనుంచి పరీక్షించి**, ఇన్సులిన్ సాధారణంగా కనిపిస్తోందని చూడండి. మీకు కనక ఇన్సులిన్‌లో ఏవైనా కణాలు, స్ఫటికాలు, 'ఫ్రాసింగ్' (గడ్డ కట్టడం) లేదా రంగుపోవడం కనిపిస్తే, దాన్ని పారవెయ్యండి.




**వీటికై పరీక్షించండి:**
కణాలు లేదా
రంగుపోవడం




**వీటికై పరీక్షించండి:**
ఫ్రాస్టింగ్ లేదా స్ఫటికాలు
లేదా బొబ్బలు లేదా చిన్న కణాలు

**సూచన:** రెగ్యులర్ ఇన్సులిన్/ గ్లార్గిన్ స్పష్టంగా ఉంటుంది మరియు NPH / ప్రీమిక్స్ ఇన్సులిన్ మబ్బులా ఉంటుంది



“గుర్తుంచుకోండి,
**ఇన్సులిన్‌ని సురక్షితంగా నిలవచెయ్యడం అన్నది చాలా ముఖ్యం,** ఎందుకంటే, విపరీతమైన వేడి లేదా చల్లటి ఉష్ణోగ్రతలు ఇన్సులిన్‌ని తన పొటెన్సీని (శక్తిని) కోల్పోయేలా చేస్తాయి మరియు ఇవి దాని పనితనాన్ని అడ్డుకుంటాయి.”

# MyCARE

నాతోపాటు, మార్గంలోని ప్రతి అడుగులో

## రెఫరెన్స్:


1. ఇన్సులిన్ స్టోరేజ్ అండ్ సిరింజ్ సేఫ్టీ | ఏడిఏ, డయాబిటీస్. ఆర్గ్ (2022). https://www.diabetes.org/healthy-living/medication-treatments/Insulin-other-injectables/ Insulin-storage-and-syringe- safety. నుండి రిట్రీవ్ చేసిన తేదీ 6 జూలై 2022.

2. చౌధురీ, ఎస్., అండ్ చక్రబొర్తీ, పి.పి. (2017) ఎర్రర్స్ ఆఫ్ ఇన్సులిన్ థెరపీ: రియల్ లైఫ్ ఎక్స్‌పీరియెన్సెస్ ఫ్రమ్ డెవలపింగ్ వర్ల్డ్. జర్నల్ ఆఫ్ ఫ్యామిలీ మెడిసిన్ అండ్ ప్రైమరీ కేర్, 6(4), 724-729. https://doi.org/10.4103/jfmpc.jfmpc_418_16

3. టండన్ ఎన్, కాల్రా ఎస్, బల్‌హారా వై.పి, బరువా ఎంపి. ఛడ్డా ఎం, చండాలియా హెచ్‌బి, ఎట్ అల్. ఫోరం ఫర్ ఇంజెక్షన్ టెక్నిక్ అండ్ థెరపీ ఎక్స్‌పర్ట్ రికమండేషన్స్, ఇండియా: ద ఇండియన్ రికమెండేషన్స్ ఫర్ బెస్ట్ ప్రాక్టీస్ ఇన్ ఇన్సులిన్ ఇంజెక్షన్ టెక్నిక్, 2017. ఇండియన్ జ్ ఎండోక్రొ మెటబ్ 2017;21:600-17.



**Disclaimer:**
"The guide/presentation/content/literature is for general information, guidance and educational purposes only and is not complete or exhaustive. The guide/ presentation/content/literature is not intended or implied to replace or substitute any current practice and or advice/guidance/diet provided by healthcare professionals. This guide/presentation/content/literature does not constitute any treatment/therapy/medication/diet/opinions for any patients who are on diabetes medication, the patients are required to prior consult their healthcare professional before acting on any change on treatment/therapy/ medication/diet and or opions. USV Private Limited makes no representations as to accuracy, completeness, correctness, suitability or validity of any information contained in this guide/presentation/content/literature and will not be liable for any losses, injuries or damages arising from its use."



ప్రజాహితం కోరి జారీ చేస్తున్నవారు: USV